నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 30 మార్చి 2025 | పేజీలు 8







# సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం

- బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తా..
- టీడీపీ కార్యకర్తల త్యాగాలను విస్మరించను
- పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందించిన సీనియర్ కార్యకర్తలకు సన్మానం
- కార్యకర్తలే టీడీపీకి బలం

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :

తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపిస్తే.. తెలుగు ప్రజల ప్రతిభకు విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత మాత్రం సీఎం చంద్ర బాబుదేనని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ

-మిగతా 2లో

## పీఎం మత్స్య సంపద యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు మర మేకనైజ్డ్ బోటు పంపిణీ












# కష్టంతోనే ఉన్నతంగా ఎదగాలి : మంత్రి నారాయణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి దగ్గరి దారులు ఉండవని కష్టపడ టమే ఏకైక మార్గమని రాష్ట్ర పుర పాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శని వారం నెల్లూరు నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఇటీవల జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన వారి కి నియామక పత్రాలు మంత్రి నారా యణ చేతుల మీదగా అందించారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రామారావు ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సభలో మంత్రి నారాయణ మాట్లాడుతూ కళాశాల ఏర్పడి 60 సంవత్సరాల్లో మొదటిసారిగా 95 శాతం మందికి ఉద్యోగాలు లభించడం అభినందనీయ మన్నారు. నెల్లూరు లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తం గా ఉన్న పాలిటెక్నిక్ కాలేజీల్లో 95 నుండి 98 శాతం వరకు విద్యా ర్థులకు ఉద్యోగాలు లభించడం గొప్ప విషయమ న్నారు. ఇందుకుగాను ప్రభుత్వం తరపున ప్రత్యేక చొరవ చూపించి ప్రోత్సాహం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రులకు తల్లిదం డ్రుల తరపున ప్రత్యేక ధన్యవాదాలన్నారు. చదువుకుంటున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం, ఉపాధి లభించాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటార న్నారు. ఎంత కష్టపడితే అంత ఎత్తుకు ఎదుగుతా మన్న విషయం ఎవరు మరచిపోకూడదన్నారు. ఉద్యోగంలో చిన్నా పెద్ద తేడాలు ఉండవని, నిజాయితీగా కష్టపడి పనిచేస్తే ఉన్నత స్థానానికి ఎదగవచ్చునన్నారు. పార్ట్‌టైం లెక్చరర్ స్థాయి నుండి నేటి స్థితికి తాను ఎదగడానికి కారణం కేవలం హార్డ్ వర్క్ మాత్రమేనని, ఇప్పటికీ ప్రతి రోజూ 18 గంటలు కష్టపడతానని తెలిపారు. జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి దగ్గరి దారులు ఉండదని కష్టపడి పని చేయటమే ఏకైక మార్గమన్నారు. విస్తారమైన తీర ప్రాంతం రాష్ట్రం సొంతమని, అందుకు అనుగుణంగా వివిధ రకాల పరిశ్రమల స్థాపనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పరిశ్రమలు స్థాపన ద్వారా మాత్రమే యువతకు భవిష్యత్ ఉంటుందన్నారు. కోవూరు చక్కర ఫ్యాక్టరీ స్థలంలో కాలుష్యం లేని ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో నిర్ణయించారన్నారు. వీలైనంత త్వరలో ఆయా రైతుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి పరిశ్రమల స్థాపనకు వేగవంతమైన చర్యలు తీసుకుంటామన్నారు. 95 శాతం మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధిం చడం పట్ల అధ్యాపకులు చేసిన కృషికి తమ అభినందనలన్నారు. అదేవి ధంగా కళాశాల ఖాళీ స్థలంలో ప్లే ఎక్విప్మెం ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుం టామన్నారు.

**రోడ్లు శుభ్రం చేసే ఆధునిక యంత్రాలను ప్రారంభించిన మంత్రి :**

నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్లో పునరుద్ధరించిన ఏసీ బస్ స్టాప్‌ను మంత్రి నారా యణ ప్రారంభోత్సవం చేశారు. సంవత్సరంలో 9 నెలలు నెల్లూరులో ఎండవేడిమి అధికంగా ఉంటుందని, వృద్ధులు, చిన్నారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా 2014-19 తమ ప్రభు త్వంలో ఏసీ బస్‌స్టాప్‌లను ప్రారంభించామ న్నారు. అయితే గత ప్రభుత్వ నిర్వాకంతో వాటిని మూసివేశారని, తిరిగి వాటిని పునరుద్ధరిస్తున్నా మన్నారు. ఇదే సమయంలో మానవ రహితంగా రోడ్లను శుభ్రం చేసే ఆధునిక యంత్రాలను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు.

నెల్లూరు నగరంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెర వేరుస్తూ అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేసి నెల్లూరు నగరాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్ర మంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం



*(మొదటి పేజీ తరువాయి)*

43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరు రోడ్డులోని మర్రిచెట్ల సెంటర్ వద్ద ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలుగు దేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పద్మావతి కళ్యాణ మండపంలో నిర్వ హించిన టీడీపీ 43వ ఆవిర్భావ సభలో ముఖ్యఅ తిథిగా పాల్గొన్నారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో 43 ఏళ్లుగా పార్టీ జెండా మోసి టీడీపీ కార్యకర్తల కు స్ఫూర్తిగా నిలిచిన సుబ్బారెడ్డి, బషీర్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాం తి రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ స్థాపిం చిన 9 నెలల్లో అధికారంలోనికి రావడం భారతదే శ రాజకీయ చరిత్రలోనే ఒక అరుదైన ఘట్టంగా అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం సమ పాళ్ళ లో అమలు చేస్తూ తెలుగునాట సామాజిక విప్లవా నికి తెలుగు దేశం పార్టీ నాంది పలికిందన్నారు. ఒకప్పుడు ఓటర్లుగా మాత్రమే ఉన్న బడుగు, బలహీన వర్గాలను లీడర్లుగా మార్చిన ఘనత అన్న ఎన్టీఆర్‌దేనన్నారు. దేశంలోనే తొలిసారిగా మహిళలకు ఆస్తిలో హక్కు, పేదవాడి కడుపు నింపే రూ.2 కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్ళు లాంటి ఎన్నో జనహిత కార్యక్రమాలతో దేశంలోనే సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. 1995లో పార్టీ పగ్గాలు చేపట్టిన మన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు.. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తిగా నేటికీ కూడా బడుగు బలహీన వర్గాల కు పెద్ద పీట వేస్తున్నారన్నారు. హైదరాబాదులో హైటెక్ సిటీ నిర్మాణం ద్వారా తెలుగు వారి ప్రతిభను ప్రపంచ నలుమూలలకు విస్తరింపజే శారని కొనియాడారు. పార్టీ కష్టకాలంలో ఉన్న ప్పుడు యువగళం పేరిట సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి తండ్రికి తగ్గ తనయుడు నిరూపించుకున్నా రని లోకేష్ బాబుని ప్రశంసించారు. ఇటు పార్టీలోనూ.. అటు పాలనా పరంగాను విప్లవాత్మ క మార్పులు తెస్తున్న మంత్రి లోకేష్‌ని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రశంసించారు. ఒక్క కోవూరు నియోజకవర్గానికే దాదాపు 2 కోట్ల వరకు ముఖ మంత్రి సహాయ నిధి అందజేసి కార్యకర్తల ఆరోగ్య రక్షణకై పాటుపడుతున్న ముఖ్యమంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడ్డ ఏ కార్యకర్తకు అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. విలువలతో కూడిన రాజకీయం టీడీపీకి మాత్రమే సాధ్యమని, పార్టీ విజయం కోసం జెండా మోసిన కార్యకర్తలకు ఆమె ధన్యవా దాలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ రూరల్, అర్బన్ అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, ఎంపీ శేషయ్య, మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివకు మార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి, టీడీపీ నాయకులు వింజం రామానాయుడు, ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, టంగుటూరు మల్లా రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రశాంతమ్మకు సైకిల్ అందజేసిన వినోద్‌రెడ్డి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** టీడీపీ 43వ ఆవి ర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా శనివారం టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి.. తన అనుచరులతో కలిసి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత మ్మను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నెల్లూరులోని వీపీఆర్ నివాసానికి చేరుకున్న వినోద్‌రెడ్డి.. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సింబల్ సైకిల్‌ను ప్రశాంతమ్మకు అందజేశారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. శుభాకాం క్షలు తెలియజేసిన వినోద్‌రెడ్డికి, పార్టీ నాయకుల కు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుం దని, ప్రతి ఒక్కరు గొప్ప నాయకులుగా ఎదగాల ని ఆమె ఆకాంక్షించారు. కార్యకర్తలకు పార్టీ ఆవి ర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో సూర్యనారాయణ, చింతారెడ్డి శిరీషా రెడ్డి, కుసుమ, కుక్కా ప్రభాకర్, జాన్సీ, కనకేశ్వ రరావు, తిరుమల, జాఫర్, వాసు పాల్గొన్నారు.

## పీఎం మత్స్య సంపద యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు మర మేకనైజ్డ్ బోటు పంపిణీ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు మర మేకనైజ్డ్ బోటు పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. బోట్ పంపిణీ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లా డుతూ.. మత్స్యకారుల కళ్లలో ఆనందం చూడాలన్నదే చంద్రబాబు లక్ష్య మన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో వర్చువల్‌గా ప్రారంభించా మన్నారు. కొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయిలో మత్స్యకారులకు హార్బర్ అందు బాటులోకి తెస్తామన్నారు. 1200 బోట్లు నిలుపుకునే సామర్థ్యం జువ్వలది న్నె ఫిషింగ్ హార్బర్‌కు ఉందని, ఫిషింగ్ హార్బర్ ద్వారా తమిళనాడు జాలర్లను నియంత్రిస్తామన్నారు. మన మత్స్య సంపద మనకే దక్కాలని, మత్స్యకార యువత వలసలు ఆపిన ఘనత కూటమి ప్రభుత్వానిదేన న్నారు. బకింగ్ హెూమ్ కెనాల్‌పై బ్రిడ్జ్ మౌలిక వసతుల కల్పన త్వరిత గతిన పూర్తి చేస్తామన్నారు. అలాగే కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగే శ్వరరావు మాట్లాడుతూ.. మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వ సబ్సిడీతో మత్స్యకార సోదరుడికి మేకనైజ్డ్ బోట్‌ని అందిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబం సంపద సృష్టించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అన్నారు. రామాయపట్నం పోర్ట్ పారిశ్రామికవాడ అభివృద్ధితో యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయ న్నారు. కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పథకం ద్వారా ఎక్కువ కుటుంబాలకు మర బోట్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవం




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడ నూతల రామిరెడ్డి సుబ్బ రామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 17వ వార్షికో త్సవం ఘనంగా నిర్వహిం చనట్లు కళాశాల ప్రిన్సిప ల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ పులివెందుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్ గెస్ట్ ఆఫ్ హానరగా కళాశాల చైర్మన్, కరస్పాండెంట్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ముందుగా ప్రిన్సిపల్ వార్షిక రిపోర్టును ప్రజెంట్ చేయగా ఆ తర్వాత చైర్మన్ మాట్లాడుతూ.. కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కళాశాల అందజేస్తున్న ఎమీని టీస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ల్యాబ్స్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో అందజేస్తున్న అత్యుత్తమైన కళాశాలగా తెలియ జేశారు. ప్రతి విద్యార్థి ఉద్యోగిగా బయ టికి వెళ్లాలని లక్ష్యంతోనే కళాశాల ముందుకు పోతుందని తెలియజేశారు. ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ సాంకేతిక విద్యలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలు ప్రత్యేకించి జేఎన్టీయూ అనంతపురం అందిస్తున్న నైపుణ్యాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు ఉదాహరణలతో వివరించారు. అలాగే సాంకేతిక విద్యలో సాఫ్ట్వేర్ కంపెనీలు, కోర్ కంపెనీలు అందజేస్తున్న ప్లేస్మెంట్ వివరాలను కూడా విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. తదనంతరం బెస్ట్ ఔట్గోయిం గ్ విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆ తర్వాత అలు ముని మేడల్స్ బ్రాంచ్ వైజ్ విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఆ తర్వాత అక్కడమిక్ ప్రైసెస్ బ్రాంచ్ వైజ్ అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా, ఉల్లాసంగా విద్యార్థిని విద్యార్థు ల కేరింతల మధ్య కొనసాగిందని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్వీ రమణారెడ్డి అన్ని విభాగాలు అధిపతులు అధ్యాప కులు తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యలు పరిష్కరించండి

### రాష్ట్ర హైకోర్టు జస్టిస్ శ్రీనివాస రెడ్డికి వినతి

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని న్యాయవాదులందరూ ఎదుర్కొంటున్న పలు సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కోరుతూ నెల్లూరు న్యాయవాదుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర హైకోర్టు జస్టిస్ శ్రీనివాసరెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. సీనియర్ న్యాయవాది మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుడుముల రవి నేతృత్వంలో ఈ మేరకు న్యాయవాదుల బృందం న్యాయమూర్తిని కలిశారు. పాత జిల్లా జైల్ కాళీ స్థలాన్ని జిల్లా కోర్ట్ ప్రాంగణ సముదాయానికి ఇప్పించాలని, న్యాయ వాదులకు, న్యాయ వాదుల గుమస్తాలకు ఇంటి నివేశన స్థలాలు ఇవ్వాలని, న్యాయవాదులకు కోర్టులో చాంబర్స్ ఇవ్వాలని కోర్ట్ మెయిన్ బిల్డింగ్ నందు లిఫ్ట్ రిపేర్ చేయించాలని కోర్ట్ లో వాహనాల పార్కింగ్ సరైన పద్ధతిలో ఏర్పాటు చేయాలని కోర్ట్ లో డ్రైనేజ్, త్రాగు నీటి వసతులు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా కోర్టులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కేసుల కాజ్ లిస్ట్ ఆన్‌లైన్‌లో ఏర్పాటు చేయాలని కోర్ట్ కారిడార్ (వరండా)నందు కక్షిదారులకు ఫ్యాన్స్, లైట్స్ ఏర్పాటు చేయాలని కోర్ట్ నందు అదనపు క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలని, స్టేషనరీ, కోర్ట్ ఫీజు, స్టాంప్స్ షాపు ఏర్పాటు చేయాలని కోర్ట్ ప్రధాన ద్వారం వద్ద ఆర్చిని ఏర్పాటు చేయాలని కోర్ట్‌ల నందు కొత్తకేసుల నెంబర్స్ కక్షిదారులు న్యాయవాదులు సౌకర్యార్థం అప్‌డేట్ ఆన్



లైన్ చేయాలని కాపీయిస్ట్ డిపార్ట్మెంట్ నందు జాప్యం లేకుండా చూడాలని వినతిపత్రాన్ని అందజేశారు. పరిశీలించి తగుచర్యలు తీసుకుంటానని హైకోర్టు న్యాయమూర్తి జిల్లా పోర్టు ఫోలియో న్యాయమూర్తి చెప్పారు. రవి కుమార్‌తోపాటు, సీని యర్ న్యాయవాదులు రామకృష్ణ ప్రసాద్, జల్లి పద్మాకర్, మురళీధర్ రెడ్డి, వి.రంగారావు, శంకరయ్య, చుక్కా రమేశ్, బండా శ్రీను, వెంకయ్య, నక్క శీనయ్య, కాకి శాంతి, పి.హరిబాబు, నవీన్, కాకు మురళిరెడ్డి, బాబా తదితరులున్నారు. న్యాయవాదుల సమస్యలను హైకోర్టు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లినందుకు పలువురు జూనియర్ న్యాయవాదులు ఐక్య వేదికను అభినందించారు.

# టీడీపీ ఆవిద్భావం ఒక సంచలన ఘటన



### ప్రజా సంక్షేమం ప్రగతి కోసం స్థాపించిన పార్టీ టీడీపీ
### పేదల నమ్మకానికి ప్రతిరూపం టీడీపీ ప్రభుత్వం : కిషోర్ బాబు

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** పేదల నమ్మకానికి ప్రతిరూపమే తెలుగుదేశం పార్టీ అని టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, పున్నూరు మాజీ సర్పంచ్, నెల్లూరు జిల్లా పార్లమెంటరీ కార్యనిర్వహణ కార్యదర్శి పొన్నుబోయిన చెంచు కిషోర్ బాబు యాదవ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇందుకూరుపేట మండలం పున్నూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషోర్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలన ఘటన, ప్రజా సంక్షేమం, ప్రగతి కోసం స్థాపించిన ఈ పార్టీ, ప్రజల ఆకలి తీర్చేందుకు కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే మొట్టమొదటిగా నందమూరి ఎన్టీరామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం పంపిణీ చేశారని గుర్తు చేశారు. అంతేకాకుండా వెనుకబడిన వర్గాలను సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ముందుకు తీసుకెళ్తూ తెలుగుదేశం పార్టీ అనేక సంస్కరణ తెరమీదకు తీసుకొచ్చిందని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిరంతరం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో పలువురు వైసిపి నాయకులు వైసిపిని విడి తెలుగుదేశం పార్టీలో చేరారు. తురిమెళ్ళ పంచాయతీ చెందిన గుణ్ణంరెడ్డి హరి కిషోర్ రెడ్డితోపాటు ఆయన అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే చెన్నూరు, ఎంపీటీసీ చలంచర్ల సుశీలమ్మ, రంగసముద్రం సర్పంచ్, గంగవరపు శీనమ్మ, చెన్నూరు వైసిపి నాయకులు చెరుకూరు నాంచారి కొండయ్య వారి అనుచరులు మొత్తం 30 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. శుక్రవారం జరిగిన సభలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ పాత, కొత్త కలయికతో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని రాబోయే ఎన్నికల్లో భారీ విజయాలు సాధించే దిశగా కృషి చేయాలని నాయకులకు ఎమ్మెల్యే కావ్య సూచించారు. పార్టీలో ప్రతి ఒక్కరికి సమితి సముచిత స్థానం



కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పామిడి రవికుమార్ చౌదరి, దగదర్తి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు ప్రధాన కార్యదర్శి చేజర్ల ఇబ్రిన్, టిడిపి నాయకులు జలదంకి శ్రీహరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ముసునూరు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే కావ్య టిడిపి జెండాను ఆవిష్కరించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఘనంగా నివాళులు అర్పించి జై ఎన్టీఆర్- జై జై ఎన్టీఆర్ అనే నినాదాలతో కార్యకర్తల పండుగ వాతావరణాన్ని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు అందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కావలి నియోజకవర్గంలో పార్టీకి మద్దతుగా నిలుస్తున్న నాయకులకు ప్రజలకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాలలో జరగని ముద్ర వేసుకుందఅని ఆత్మ గౌరవ నినాదంతో ఎన్టీఆర్ ముందుకు వెళ్లారని తెలిపారు. నందమూరి తారకరామారావుని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ఆశీస్సులతో కావలి నియోజక వర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తే ఎందుకు నడుం బిగించినట్లు తెలిపారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలలు అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల అండగా తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలు మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు పిలుపు మేరకు చేజర్ల మండలంలోని రెడ్డివారి కండ్రిక గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ వెలుతుర్ల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎ ఊసపల్లి పెంచలయ్య, అంకినాపల్లి పెంచల్ రెడ్డి, అంకినపల్లి తిరుపాల్ రెడ్డి, కాసిం సాహెబ్, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, రమేష్, నడిపించలయ్య, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొని తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి స్వీట్లు పంచిపెట్టారు.

## సతీష్ రెడ్డిని కలిసి బీజేపీ నాయకులు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం, మాగుంట లేఔట్ లోని స్వగృహానికి విచ్చేసిన డిఆర్‌డిఓ మాజీ చైర్మన్ మరియు ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ జి సతీష్ రెడ్డిని నెల్లూరు బిజెపి జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెల్స్ ఇన్‌చార్జ్ పి సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం విజయ్ కుమార్, కుప్పా ప్రసన్న, బాలాజీ నగర్ మండల అధ్యక్షుడు మింగాకిరణ్, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రమాద బాధితులకు సాయం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మార్చి నెల 21వ తేదీన నెల్లూరు నగరంలోని దీన దయాళ్ నగర్ గిరిజన కాలనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన గృహస్తురాలు గిరిజన మహిళ మానికల శంజీవమ్మ కుటుంబానికి పదివేలు నగదు, బియ్యమందించిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ నాయుడుకి, వంట పాత్రలు, ప్రొవిజన్స్ అందించిన రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు జనార్ధన రాజుకి, ఎలక్ట్రికల్ సామానులు అందించిన బీజేపీ నాయకులు కరణం భాస్కర్‌కి, ఒక నెల ప్రొవిజన్స్, బియ్యం, ఉప్పు లు, పప్పులు, ఆయిల్ పాకెట్స్ అందించిన సమీకృత గిరిజాభివృద్ధి సంస్థ యానాదులు ప్రాజెక్టు ఆఫీసర్‌కి, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్‌కి ఎనాడిస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## ఓబులాయిపల్లి ఎంపీపీఎస్ స్కూల్లో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలం ఓబులాయిపల్లి హరిజన కాలనీలోని ఎంపీపీస్ స్కూల్లో శనివారం ముందస్తుగా శ్రీ విశ్వా వసునామ ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డీసీ మస్తానయ్య పాల్గొని విద్యార్థులకు రంజాన్, ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశం మత, సంస్కృతుల సమ్మేళన భూమి అని, ఇక్కడ ప్రజలు అన్నివిధమైన పండుగలను ఐక్యంగా జరుపుకుంటారని విద్యార్థులకు వివరించారు. ఉగాది పండుగను భారతీయ కాల గణనలో కొత్త సంవత్సరానికి సూచికగా భావించారని, ఈ రోజున ఉగాది పచ్చడి రుచించడం జీవితంలోని శుభా శుభాలను సమానంగా స్వీకరించడాన్ని సూచిస్తుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహంగా నిర్వహించిన ఈ వేడుకల ద్వారా పిల్లలు ఉగాది పండుగ ప్రాముఖ్యతను గురించి అవగాహన పొందారు.

# పేదరికనిర్మూలనా లక్ష్యంగా అన్న ఎన్టీయార్ టీడీపీ స్థాపన

## అనూహ్య సంక్షేమపథకాల రూపకల్పన : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పేదరికనిర్మూలనా లక్ష్యంగా 42 సంవత్సరాల క్రితం అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, 9నెలలకే అధికారం చేపట్టారని, అనూహ్యంగా సంక్షేమ పథకాలు రూపొందించి అమలుచేశారని, అనేక సంస్కరణలు తెచ్చారని రాష్ట్ర దేవాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం ఆవిర్భావదినోత్సవ వేడుకలను ఆత్మకూరులో అత్యంత ఘనంగా నిర్వహించారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ బస్టాండు సమీపంలోని అన్నాక్యాంటీన్‌వద్ద తెలుగుదేశం పార్టీ పతాకాన్ని మంత్రి రామనారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఎన్టీయార్ చిత్రపటానికి మంత్రి ఆనం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీయార్ టిడిపి స్థాపన, రాజకీయ పయనం, ఎన్టీయార్‌పాలన తదితరాలను ఎల్‌యిడి ద్వారా ప్రదర్శించగా మంత్రి, టిడిపి నాయకులు తిలకించారు. ఈ సందర్భంగా రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. టిడిపి తొలిదపా అధికారం చేపట్టిన సమయంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, నేడు టిడిపి పాలనలో రాష్ట్ర మంత్రిగా పనిచేస్తున్నానని పేర్కొంటూ తనకొక అదృష్టమన్నారు. నందమూరి తారకరామారావు 1983లో తొలిదపా ముఖ్యమంత్రిగా అధి కారం చేపట్టాక 2రూపాయలకే కిఓలబియ్యం, జనతావస్త్రాలు, పక్కా గృహాలు తదితర అనేక అనూహ్యం సంక్షేమపథకాలు అమలుచేశారన్నారు. మాండలికవిధానం, ఏకగవాక్షవిధానం, పటేల్‌పట్వారి వ్యవస్థల రద్దు, విద్యుత్‌స్లాబ్ విధానం తదితర అనేక సంస్కరణలు తెచ్చారని ఆనం వివరించారు. ఆయన రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాధించారన్నారు. అనంతరం ఎన్టీయార్ ఆశయసాధనకు ముఖ్యమంత్రి చంద్రాబాబు నాయుడు నాటినుండి నేటివరకు కృషిచేస్తున్నారని మంత్రి రామనారాయణరెడ్డి వివరించారు. రాష్ట్రాన్ని మాజీ సిఎం జగన్ అనిశ్చితస్థితిలోని నెట్టివేశారని మంత్రి విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిని వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. మూడు రాజధానుల డ్రామాతో అసలు రాజధాని లేకుండా చేశారని ఆయన విమర్శించారు. చంద్రబాబునాయుడు అమరావతిని రాజధానిగా తీర్చిదిద్దేందుకు శంఖుస్థాపనచేసిన విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ నేడు అమరావతి నిర్మాణాన్ని శరవేగంగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారని ఆనం వివరించారు. కేంద్ర సహకారంతో అమరావతిని పట్టాలెక్కించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు పులిమి శైలజారెడ్డి, దావా పెంచలరావు, తుమ్మల చంద్రారెడ్డి, మెటుకూరు ధనుంజయరెడ్డి, వేలూరు కేశవచౌదరి, తాళ్ళూరు గిరి నాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, పుట్టం బ్రహ్మానందరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, సుంకరపెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, గోపారం వెంకటరమణమ్మ, కేతా వేణుగోపాల్‌రెడ్డి, మాదాల మస్తాన్ నాయుడు, షేక్ సర్దార్, సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, షేక్ మహ బూబ్‌బాషా, గంధళ్ళ వేణు, పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, షేక్ గౌస్‌బాషా, మాదాల మస్తాన్‌నాయుడు, మాదాల శ్రీనివాసులు నాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, బుజ్జిరెడ్డి, వడ్లమూడి వజ్రమ్మ, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూదవాడలో టీడీపీ ఆవిర్భావ వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని బూదవాడ పంచాయతీలో శనివారం టీడీపీ ఆవిర్భావ వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మొదటిగా టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి నేటి వరకు టీడీపీ పార్టీ రాష్ట్రంలో చొచ్చుకొని పోయిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలతో నేటికీ టిడిపి పార్టీ అధికారంలో ఉందని తెలియజేశారు. అనంతరం కేకులు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచాల హరిబాబు, మాజీ మండల అధ్యక్షుడు బంకా సుబ్బారెడ్డి, కంభం రమణారెడ్డి, బేరి ఈశ్వర్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు : వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు ప్రజల నూతన వసంతం ఉగాది సందర్భంగా నెల్లూరు జిల్లా ప్రజలకు, కోవూరు ప్రజానీకానికి, కూటమి నాయకులకు, కార్యకర్తలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఈ విశ్వావసు సంవత్సరం ప్రతి ఇంట ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు అన్నీ శుభాలే జరగాలని, ఆ భగవంతుడు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, దేవుడి దీవెనలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్‌ల సారథ్యంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని, ప్రజల జీవితాలు కళకళలాడాలని వారు ఆకాంక్షించారు.

# వైభవంగా జరిగిన న్యాయవాదుల వార్షికోత్సవ వేడుకలు



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** శనివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాద సంఘం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి రాష్ట్ర హైకోర్టు జస్టిస్ కె శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ప్రత్యేక ఆహ్వానితునిగా రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు వేనాటి చంద్రశేఖర్ రెడ్డిలతోపాటు నెల్లూరు నగరంలోని న్యాయమూర్తులు న్యాయవాదులు న్యాయశాఖ సిబ్బంది న్యాయవాదుల గుమస్తాలు విశేషంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దివంగత న్యాయవాదుల చిత్ర పటాలను ఆవిష్కరించారు. అలాగే సీనియర్ న్యాయవాదులను సత్కరించారు ఇటీవల జరిగిన న్యాయవాద సంఘం స్పోర్ట్స్ మీట్లో విజేతలుగా నిలిచిన న్యాయవాదులకు బహుమతులను అందజేశారు సీనియర్ న్యాయవాదులు యం.రమేష్‌బాబు, పి.శ్రీనివాసులురెడ్డి యు.శ్రీనివాసులు రెడ్డి యస్వియల్ వర ప్రసాద్ రావు అంకిరెడ్డి జనార్ధన్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తికి జిల్లాలోని న్యాయ మూర్తులకు జిల్లాలోని న్యాయవాదులకు న్యాయవాదుల గుమాస్తా లకు కోర్టు సిబ్బందికి ఈ సందర్భంగా గౌరవ ఆతిథ్యం ఇచ్చారు రాష్ట్ర హైకోర్టు జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడుతూ.. న్యాయవాదులు ఉన్నత విలువలను పాటిస్తూ వృత్తిలో రాణిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని న్యాయమూర్తి పేర్కొన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి కూడా న్యాయమూర్తులు న్యాయవాదులు ఒకరికొకరు సహకరించుకొని సత్వర పరిష్కారానికి బాటలు వేయాలని కోరారు జిల్లాలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటామని కూడా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి ఉమామహేశ్వర్ సుందరయ్య యాదవ్ రేఖా రాణిధనపాల్ రమేష్, షేక్ మహబూబ్ సుభానీ స్వర్ణ ప్రసాద్ వరప్రసాద్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం జస్టిస్ శ్రీనివాస రెడ్డిని బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆతిథ్యమిచ్చిన న్యాయవాదులు సగౌరవంగా సన్మానించారు.




## టీడీపీ ఆవిర్భావ సంబరాల్లో సుప్రజ మురళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సంబరాలలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి బుచ్చి ఛైర్ పర్సన్ సుప్రజ మురళి పాల్గొన్నారు. చెన్నూరు రోడ్డు లోని మర్రి చెట్ల సెంటర్ వద్ద జరిగిన తెలుగుదేశం పార్టీ పతాక ఆవిష్కరణ అనంతరం స్థానిక పద్మావతి కళ్యాణ మండపంలో జరిగిన టీడీపీ ఆవిర్భావ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం నుచి టీడీపీ జెండా మోసిన సీనియర్ కార్యకర్తలు సుబ్బారెడ్డి, బషీర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సంబరాలలో ఛైర్ పర్సన్ సుప్రజ మురళితో పాటు బుచ్చి నగర పంచాయతి వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు : ఎస్పీ కృష్ణ కాంత్



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** ప్రజలకు, పోలీస్ సిబ్బంది, అధికారులకు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూ చంద్రమాన క్యాలెండర్ ప్రకారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగతోనే ఆరంభం అవుతుందని, తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారం వంటి షడ్రుచులతో కలగలసిన ఉగాది పచ్చడి లాగే పోలీసు ఉద్యోగి జీవితంలో కూడా పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, ఉద్యోగ సమస్యలు ఉంటాయని, వాటిని ధైర్యంగా సమయస్ఫూర్తితో అధిగమించినప్పుడే ఆనందాలు, సుఖ సంతోషాలు పొందవచ్చని తెలిపారు. ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం కొత్త ఆశలతో, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగేందుకు ప్రేరణనిస్తుందని విశ్వసిస్తున్నామని, ప్రతి ఒక్కరి జీవితంలో మధురానుభూతులు, వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పవిత్రమైన రంజాన్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులందరూ సుఖ, సంతోషాలతో జరుపుకోవాలని, ఈ పర్వదినం శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలవాలన్నారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని పేర్కొన్నారు.

## రంగనాదుని చెంతకు నరసింహ స్వామి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** విశ్వావసు నామ ఉగాది సందర్భంగా మార్చి 30 ఆదివారం ఉదయం 9.30 గంటలకు శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారు నెల్లూరు నగరం రంగనాయకులపేటలోని శ్రీ రంగనాథ స్వామి వారి దేవస్థానమునకు వెంచేయనున్నారు. అంతకమునుపు శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం నందు ఆదివారం శ్రీ విశ్వావసు నామ ఉగాది సందర్భంగా ఉదయం 8.30గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి తిరుమంజనం జరుగును. సాయంత్రం గం 6.00లకు పంచాంగ శ్రవణం తదుపరి పేట ఉత్సవం జరుగును అని కావున భక్తులందరూ విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, ఛైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి వారు తెలిపారు.






































# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు ప్రజల గుండెచప్పుడు, తెలుగుదేశం పార్టీ అని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వింజమూరులోని తెలుగుదేశం పార్టీప్రధాన కార్యాలయం నందు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి తెలుగువారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యేకాకర్ల సురేష్ తెలుగుదేశం జెండాను ఎగరవేశారు. అనంతరం 43వ టిడిపి జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అన్న నందమూరి తారక రామారావు దివ్య ఆశీస్సులతో స్థాపించిన పార్టీ తెలుగుదేశం అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు దేదీప్యమానంగా పార్టీ వెలుగొందుతుందన్నారు. అందుకు ముఖ్య కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, క్రమశిక్షణ, త్యాగగుణం, పీకపై కత్తి పెట్టిన జై తెలుగుదేశం అనే నినాదంతో గొంతుక వినిపించే ఏకైక కార్యకర్తల పార్టీ టిడిపి అని తెలిపారు. తెలుగు ప్రజల గుండె చప్పుడును ప్రపంచ దేశాలకు వ్యాప్తింప చేసి ఆడపడుచులకు అండగా నిలిచి ,రైతన్నల కన్నీరు తుడిచి, సంక్షేమం అభివృద్ధి కి రూపం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,



తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే తెలిపారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో టిడిపిని మూడు పర్యాయాలు అధికారంలోకి తేవడమే కాకుండా జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. అటువంటి పార్టీలో మన మందరం పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. క్రమశిక్షణతో పార్టీని బలోపేతం చేసుకుంటూ, ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి, జనసేన మండల అధ్యక్షులు బందారు సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షులు డేగ మధు యాదవ్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, గూడా నరసారెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, డి.రామ్మోహన్, గురజాలవాసు నాయుడు, సుబ్బారెడ్డి, ఎరుకల నాయుడు, కోడూరు నాగిరెడ్డి, చల్లా శ్రీనివాసులు యాదవ్, జయన్న ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ సమయంలోనే సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం

## అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం తక్కువ సమయంలోనే సంక్షేమాన్ని అమలు చేస్తుందని తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ గౌరవాధ్యక్షులు బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ అన్నారు. శనివారం ఆయన బ్రహ్మ దేవి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని విలేకరులతో మాట్లాడటం జరిగింది. గత ప్రభుత్వం దుర్మార్గం పరమైన పాలన సాగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో రాక్షస పాలన జరిగిందని టిడిపి ప్రభుత్వంలో పరిపాలన సమర్ధవంతంగా ఉందని గౌరవాధ్యక్షులు పేర్కొన్నారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేపడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి తెలియజేశారు. గత ప్రభుత్వం టిడిపి కార్యకర్తలను నాయకులను ఇబ్బందులు పెట్టినప్పటికీ నిలబడి అధికారం తీసుకొచ్చారని ఆయన పేర్కొన్నారు. పార్టీ జాతీయ జనరల్ సెక్రెటరీ యువ నాయకుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సుదీర్ఘంగా పాదయాత్ర అన్ని గ్రామాల్లో చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని తెలుగుదేశం పార్టీని మరల అధికారంలోకి తీసుకువచ్చిన నాయకుడు అని గౌరవాధ్యక్షులు కొత్తపల్లి ప్రశంసించినారు. స్వర్గీయ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయ సాధన తో ఏర్పడిన తెలుగుదేశం పార్టీ నిండు నూరేళ్ళు ఉంటుందని గౌరవాధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రావు శర్మ, షేక్ అలిముత్తు, దీనయ్య, భాస్కర్ రెడ్డి, సురేష్, వెంకటరమణయ్య, అంకయ్య, సతీష్ నాయుడు దాసరి శ్రీనివాసులు, ప్రసాదు, గోపాలయ్య పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో చీరల పంపిణీ



**వింజమూరు, మేజర్ న్యూస్ :** ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో వింజమూరు పంచాయతీ పరిధిలోని సిద్ధార్థ నగర్ నందు మహిళలకుచీరల పంపిణీ కార్యక్రమం జరిపించారు. నియోజకవర్గ సమన్వయకర్త కొట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గత ఎన్నికలలో నూరు శాతం స్ట్రైక్ రేట్ సాధించారని తెలిపారు. అట్టడుగు వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని కోరుకునే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ ఉన్నారని ఆయన ఆశయాలకు అనుగుణంగా ఎన్నికల అనంతరం వచ్చిన తొలి పండుగ ఉగాది కనుక ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఎక్కడైనా ఎప్పుడైనా ఎవరికైనా ఇబ్బంది కలిగినట్లయితే జనసేన పార్టీ ముందుండి ఆదుకుంటుందని ఆయన తెలిపారు పార్టీని బలోపేతం చేసి అందరికీ అందుబాటులో ఉండే విధంగా ముందుకు తీసుకు వెళ్దామని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు లక్ష్యంగా జనసేన పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కోకన్వీనర్ కమతం శ్రీనివాసులు మండల అధ్యక్షులు బందారు సత్యనారాయణ జ్యోతి శ్రీనివాసులు జనసేన మండల ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ యనమల పెంచలయ్య దాసరి శ్రీనివాసులు జిల్లెల్ల రాజా కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## పద్మశాలి యువసేన కార్యక్రమాలకు

# యువత ముందుకు రావాలి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన చేపట్టే సహాయ కార్యక్రమాల్లో యువత పెద్దఎత్తున పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన రాష్ట్ర ప్రతినిధి మునగపాటి రమేష్ గారు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన ఏర్పాటైన మూడేళ్ళ కాలంలో సుమారు 18 మందికి సహాయం అందించామని.. సుమారు రూ.10లక్షలకు పైగా బాధితులకు అందజేశామని తెలిపారు. ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండా.. ఎవరికి వారే ముందుకొచ్చి ఆపదలో ఉన్న పద్మశాలి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5వేల మందికి పైగా యువత యువసేన సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నారన్నారు. సేవా కార్యక్రమాలను విస్తృతం చేసేందుకు ప్రతి జిల్లాలో యువసేన జిల్లా కార్యవర్గాలను ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. సేవా భావం కలిగి, పద్మశాలి కుటుంబాలను ఆదుకునే ఆలోచన ఉన్న పద్మశాలి యువకులు, యువసేనతో కలిసి నడవాలని కోరారు.

# ఉగాది సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** గువ్వాడి గ్రామంలో నూతన తెలుగు సంవత్సరం ఉగాది పురస్కరించుకొని ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త కొట్టె వెంకటేశ్వర్లు, జనసేన అధ్యక్షుడు పఠాన్ నాయబ్ సూచన మేరకు జనసేన మండల ఉపాధ్యక్షుడు యాదగిరి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా జనసేన పార్టీ పనిచేస్తుందని, మహిళలు అంటే అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి అమితమైన గౌరవమని, జనసేన పార్టీలో వీర మహిళా విభాగం ఏర్పాటు చేసి వారిని గౌరవిస్తున్నారన్నారు. ఉగాది సందర్భంగా ప్రతి మహిళ ఎంతో ఆనందంతో పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతోనే జనసేన పార్టీ మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే జనసేన పార్టీని స్థాపించి ముందుకు సాగుతున్నారన్నారు. యాదగిరి సురేష్, జగదీశ్, రమేష్, కాకుమాని ప్రసాద్, చెన్నకేశవులు, వల్లభ శెట్టినారాయణ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# గంగపట్నంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** శనివారం ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గంగపట్నం గ్రామ టిడిపి నాయకులు జి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఈ దినం టీడీపీ ఆవిర్భావ దినోత్సవం కావడం సంతోషకరమని అన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆదేశాలు, సూచనలతో తాము కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జండా ఎగరవేసి స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగపట్నం గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామంలోని ప్రజలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జయప్రదం చేయడం జరిగింది.

# పేదలకు అండ తెలుగుదేశం పార్టీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పేదలకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ముత్తుకూరు మండల తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ నీలం మల్లికార్జున యాదవ్ అన్నారు. శనివారం ముత్తుకూరు మండల కేంద్రం పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ పట్టణ అధ్యక్షులు బోలిగర్ల శ్రీనివాస్ యాదవ్ పార్టీ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ సెక్రటరీ విచ్చేసినారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జనరల్ సెక్రటరీ మాట్లాడారు. ప్రజల కోసం పుట్టిన పార్టీ టిడిపి అని అన్నారు. 43 సంవత్సరాలుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా టిడిపి బలపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అభివృద్ధి అమలు చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని అన్నారు. పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ఉన్నత ఆశయాలతో పార్టీని స్థాపించి ప్రజలకు ఎంతో సేవ చేశారని పార్టీ జనరల్ సెక్రటరీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాసులు యాదవ్, ముత్యం గౌడ్, ఎల్లయ్య, సుజిన్, రవి, శంకర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డును అందుకున్న డాక్టర్ వి.శైలజ

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కళాశాలలో జంతు శాస్త్ర సహాచార్యులుగా డాక్టర్ వి.శైలజాకు ఔట్ స్టాండింగ్ ఎడ్యుకేటర్ సైంటిస్ట్ అవార్డును వరించింది. ఈ అవార్డును తమిళనాడు, కోయంబత్తూర్, నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎంటర్ప్రెనిస్ షిప్ డెవలప్మెంట్ వారు బహూకరించారు. శనివారం పీజీ కేంద్రంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వీరారెడ్డి డాక్టర్. శైలజకు అవార్డును అందజేశారు. జంతు శాస్త్రం నందు 15 పుస్తకాలు రచించి 70 పరిశోధన పత్రాలు, జాతీయ, అంతర్జాతీయ జర్న జర్నల్ నందు వీటిని ప్రచురించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ శైలజను అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# ప్రభుత్వ పథకాలను అందుకొని జీవనోపాధిని పెంచుకోండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరచుకొని తమ జీవనోపాధిని పెంపొందించుకోవాలని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం పంచాయతీ పరిధిలోని జై భీమ్ నగర్‌లో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అందరూ ఉపాధి హామీ పనుల్లో సభ్యులుగా చేరి గ్రూపులుగా ఏర్పాటై ప్రతిరోజు పనులకు వెళ్లి ప్రభుత్వ నిర్దేశించిన 300 రూపాయల కూలీని అందుకోవాలని అన్నారు. అలాగే ప్రస్తుతం శాశ్వత గ్రూపులు ఉన్నాయి కనుక ఒక గ్రూపు నుండి మరో గ్రూపులకు వెళ్లే అవకాశం లేకపోవడంతో ఈ గ్రూపులో వారు ఆ గ్రూపులోనే పనులు చేయాల్సి ఉంటుందన్నారు. పనులకు వెళ్లినప్పుడు మస్టర్లో ప్రతిరోజు సంతకాలు చేయకుండా శనివారం మాత్రమే సంతకాలు చేయాలన్నారు. దీనివల్ల మీరు ప్రతి రోజు పనులకు వెళ్లిన హాజరు ఉంటుందని అలాగే ఒక్కొక్కసారి ఒక్కొక్క గ్రూపులో ఐదు మంది లేదా పదిమంది హాజరవుతారని ఆ శనివారం ఆ మాస్టర్ లో ఆ మేట్ ఎంత మందికి హాజరేసింది మనకు తెలుస్తుంది అన్నారు. అక్రమంగా హాజరు వేసినట్లయితే మీరు అడిగే హక్కు ఉంటుందన్నారు. అలాంటి ప్రయోజనాలు ఉంటాయని శనివారం సంతకాలు చేయాలని తెలిపామని తెలిపారు. ఒకవేళ మీరు ఆరు రోజులు పని చేసినట్లయితే ఐదు రోజుల మాస్టర్ వేయించుకుంటే వరుసటి వారం రోజులు పనులు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు అంతేగాకుండా కూలీ కూడా ఎక్కువ వస్తుందని తెలియజేశారు. అలాగే ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరూ సక్రమంగా ఉపయోగించుకుని మీ యొక్క జీవనోపాధిని మెరుగు పరుచుకోవాలన్నారు. అందరూ దీపం కనెక్షన్ తీసుకుని ఉచితంగా గ్యాస్ కనెక్షన్ పొందవచ్చు అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచే మూడు పథకాలను గురించి తెలుసుకొని వాటిలో రిజిస్టర్ అవ్వాలన్నారు. బీమా పథకాలు ఉన్నాయని అవి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం దానికి కేవలం అతి తక్కువ 200 రూపాయలు సంవత్సరానికి చెల్లించినట్లయితే ఆ వ్యక్తి ఏదైనా ప్రమాదాన్ని గురైతే రెండు లక్షల రూపాయలు ఆ కుటుంబానికి అంతయున్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం ద్వారా 360 రూపాయలు సంవత్సరాన్ని చెల్లించినట్లయితే ఆ పథకంలో సభ్యులుగా చేరి ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడు రెండు లక్షలు ఆసరాగా అందిస్తుందన్నారు. అదేవిధంగా అటల్ పెన్షన్ యోజన పథకం ద్వారా మనం శక్తి మీద కొంత డబ్బులు చెల్లించినట్లయితే 60 సంవత్సరాలు నిండిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే విధంగా మనకు పెన్షన్ వస్తుందని తెలిపారు. దాని ద్వారా జీవనం సుఖవంతంగా గడుపుకోవచ్చునన్నారు. కాబట్టి ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకొని కుటుంబ ఆదాయాన్ని పెంపొందించుకోవాలన్నారు. అలాగే డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా అందించే అన్ని రకాల సేవలను అందుకొని కుటుంబాన్ని ఏ కష్టం లేకుండా గడపవచ్చు అన్నారు. ఉపాధి హామీపథకం ద్వారా మీరందరూ పనులు చేసుకుంటూ 300 రూపాయలను పొంది జీవనోపాదిని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎన్ భాస్కరరావు భారతి అంగన్వాడీ కార్యకర్తలు సంపద లక్ష్మి మౌనిక సచివాలయ కార్యదర్శి రమాదేవి సీనియర్ సహాయకులు వీఆర్వో బాబురావు ప్రభాకర్ పోలీస్ సిబ్బంది శ్రీనివాసులు కాలనీవాసులు తదితరులు హాజరయ్యారు.

# మహిళలు బాలికల చేతిలో వజ్రాయుధం 'శక్తి' యాప్

## మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ రామారావు



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** సమాజంలోని మహిళలు, బాలికల భద్రతే ధ్యేయంగా నెల్లూరు మహిళా పోలీస్ స్టేషన్ పనిచేస్తుందని, మహిళలు, బాలికల చేతిలో వజ్రాయుధం శక్తి యాప్ అని, ప్రతి ఒక్క మహిళ, గృహిణులు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలని నెల్లూరు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ కేసిహెచ్ రామారావు తెలిపారు. శనివారం ఉదయం జిల్లా ఎస్పీ జి .కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు సంతపేట లోని సెయింట్ జోసెఫ్ జనరల్ హాస్పిటల్ నందు నర్సింగ్ విద్యార్థినిలు, హాస్పిటల్ మహిళా సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 100, 112, 1098, 1930 అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐలు టి.వి. సుబ్బారావు, సి.కృష్ణారెడ్డి, హాస్పిటల్ అడ్మిన్ సిస్టర్ లూర్దు మేరీ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏఎస్ఐ వై.శ్రీహరి, డి.సతీష్ సిబ్బంది కే.ప్రసాద్, టీవీఎస్. రాంబాబు, శక్తి టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవం తెలుగుదేశం పార్టీ : ఎమ్మెల్యే



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మండల నాయకత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ దంపతులు మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ హాజరయ్యారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం టిడిపి పుట్టినరోజు భారీ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. భారీ ఎత్తున బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్న నందమూరి తారక రామారావు తెలుగుజాతి ఆశయం కోసం సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం అన్నారు. సాంకేతిక విప్లవం నూతన ఆర్థిక విధానాలతో సామాన్యుల కుటుంబాల్లో ఆర్థిక విప్లవం తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని ఈ సందర్భంగా తెలియజేశారు. విభజిత ఆంధ్రప్రదేశ్లో ప్రజల సంక్షేమం కోసం ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీ ఆశయ సాధన కోసం నడుంబిగించి గొంతెత్తి యువ గళం పోరాటంతో పార్టీని ముందుకు నడిపించి విజయకేతనం ఎగరవేసిన నేత యువ నేత నారా లోకేష్ బాబు అని తెలిపారు. సమయస్ఫూర్తితో కలిసికట్టుగా అందరం ముందుకు నడిచి ఉదయగిరి అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ సందర్భంగా తెలుగుదేశం మాజీ మండల కన్వీనర్ దుగ్గిన బోయిన వెంకటస్వామి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను ఆయన నివాసానికి వెళ్లే పరామర్శించారు. అదేవిధంగా మరో కార్యకర్త ఐతా సుబ్బారావు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వికలాంగుడైన తెలుగుదేశం కార్యకర్త నాగేళ్ల రమణయ్యకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయ్యన్న నల్లి పోగు నరసింహులు నల్లి పోగు రాజా బొజ్జ నరసింహులు ఎస్ కే రియాజ్ జనసేన అధ్యక్షులు సురేందర్ రెడ్డి గడ్డం వెంకటేశ్వర్లు గడ్డం శ్రీనివాసులు బొజ్జ శ్రీను, తుమ్మల కిరణ్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

## ● రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గంపల అనిల్



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీఆర్ అని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గంపల అనిల్ పేర్కొన్నారు. ఇందుకూరుపేట మండలంలోని మైపాడు గ్రామంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982 మార్చి 29వ తేదీన స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంతో పేదలకు నిజమైన స్వాతంత్రం వచ్చిందన్నారు. మండలాల వ్యవస్థను పటిష్ట పరిచి ప్రజలకు పాలనను అందించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు. ఎన్నో సంక్షేమాలు ప్రవేశపెట్టిన ఘనత టిడిపి పార్టీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సంఘం నరేష్, బాబు, గంపల రఘురామయ్య, తుమ్మల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల పెంపకం పైన అవగాహన




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** చేపల పెంపకం పైన రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మత్స్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రైతుల హాజరయ్యారు. మల్లూరు గ్రామంలో జరుగుతున్న జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంప్ కార్యక్రమం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ త్రివేణి ,శ్రీవిద్య ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బిఎఫ్ఎస్సి చివరి సంవత్సరం విద్యార్థులు ఈ కార్యక్రమం పట్ల రైతులతో మాట్లాడారు. చేపల పెంపకం వల్ల లాభాలు వస్తాయని అదేవిధంగా తినడం వల్ల ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు : మేకపాటి దంపతులు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ,భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, సతీమణి టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంతి కుమారి విశ్వావసు నామ ఉగాది సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉగాది పండుగ అంటేనే షడ్రుచుల సమ్మేళనం అని అన్నారు. చిరు వేపపూత, మామిడి కాత, పులుపులో పులకింతతోపాటు ఆరు రుచలతో ఆనందంగా ఆరంభించే ఈ తెలుగు నూతన సంవత్సరాన్ని అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని, శక్తివంతమైన నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

# ఎమ్మెల్సీ పర్వత రెడ్డితో 53 డివిజన్ వైసీపీ నేతలు

**నెల్లూరు, మజార్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీసులో వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో 53వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు వెంగళ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పలువురు నాయకులు, కార్యకర్తలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై చంద్రశేఖర్‌రెడ్డితో చర్చించారు. ఎలాంటి అపోహలకు లోను కాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా పనిచేయాలని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారికి సూచించారు. కార్యకర్తలు అందరికీ తాను అండగా ఉంటానని పార్టీలో అందరికీ సమ ప్రాధాన్యత కల్పిస్తానని తెలియజేశారు.


















## రంగడి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగ నాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగ నాధ స్వామి వారి దేవస్థానం నందు శని వారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి కే.శ్రీనివాసరెడ్డి శ్రీస్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట జిల్లా న్యాయమూర్తి, ప్రోటో కాల్ న్యాయమూర్తి వారు కూడా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారిని కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన అర్చకులు ఆహ్వానించి శ్రీస్వామి వారి దర్శనం చేయించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.















# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## దుత్తలూరు ఆవిర్భావ సభలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్




**దుత్తలూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండల కేంద్రంలోని దుత్తలూరు సెంటర్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం తెలుగుదేశం మండల నాయకత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ప్రవీణ దంపతులు, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం జెండాను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. టీడీపీ జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. 1982 మార్చి 29 తేదీ తెలుగువారి ఆత్మగౌరవం కోసం నటసార్వభౌముడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపించిన 9 నెలల కాలంలోనే ఎన్టీఆర్ నాయకత్వంలో 294 అసెంబ్లీ స్థానాలకు గాను 202 స్థానాలను కైవసం చేసుకుని అఖండ విజయం సాధించిందన్నారు. రూ.2 కిలో బియ్యం, మహిళలకు పురుషులతో సమాన హక్కులు, వృద్ధులు, వికలాంగులు, వితంతువు పింఛన్లు తదితర సంక్షేమ అభివృద్ధి పథకాలతో అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. అంతటి ఘన కీర్తి కలిగిన తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత 10సార్లు ఎన్నికలు జరగగా, ఆరుసార్లు విజయం సాధించి అధికారం చేపట్టిందన్నారు. నాలుగు పర్యాయాలు ప్రజల పక్షాన ప్రతిపక్ష హోదాలో తమ గళం వినిపించిన పార్టీ తెలుగుదేశం అని, అటువంటి పార్టీలో మనమందరం ఉండడం అదృష్టమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జాతీయ పార్టీగా అవతరించి మూడుసార్లు ప్రతిపక్షం, మూడుసార్లు అధికారపక్షంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తుందన్నారు. కనుక ప్రతి ఒక్కరం క్రమశిక్షణతో మెలిగి పార్టీకి మంచి పేరు తేవడంతో పాటు ఉదయగిరి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుదామని పిలుపునిచ్చారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో, మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం,మాజీ ఎంపీపీ చికుర్తి రవీంద్రబాబు,మాజీ జెడ్పిటిసి సభ్యులు చీదర్ల మల్లికార్జున,కాకర్ల మధుసూదన్ రెడ్డి, మండవ మధు అన్నపురెడ్డి చిన్న వెంగళరెడ్డి,లింగాల నాగిరెడ్డి, సింగవరపు వెంకటేశ్వర్లు రెడ్డి, సింగవరపు సుబ్బారెడ్డి, సింగవరపు చిన్నపరెడ్డి, కొండారెడ్డి, వేలూరి హనుమంతు నాయుడు, యనమల చిన్న లింగాల నాగిరెడ్డి, కుక్కపల్లి నాగేశ్వరావు, వేలూరు అంజయ్య నాయుడు, పాముల సుబ్బరాయుడు ఇతర ముఖ్య నేతలు అభిమానులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కావ్య




**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ, శనివారం స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతులకు 50 శాతం రైతు పై వ్యవసాయ పనిముట్లను పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యా రు. ఈ సందర్భంగా కావలి రూరల్ మండలానికి చెందిన 20 మంది రైతులకు 3,80,000 సబ్సిడీతో ట్రాక్టర్లు వ్యవ సాయ యంత్రాలను అలాగే పదిమంది రైతులకు లక్ష 30 వేల రూపాయలతో ఫైరుకు పిచికారి చేసే పెట్రోల్ పంపులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి రాయితీలు ఇవ్వలేదని రైతులను మోసం చేసిందని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం రోజుల్లోనే రైతులకు అండగా నిలిచి అన్నదాతను ప్రోత్సహిస్తూ, అనేక విధాలుగా అభివృద్ధి పరుస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రైతులందరూ కూడా రుణపడి ఉన్నారని తెలిపారు. కావలి రూరల్ మండలంలో పార్టీలకతీతంగా ప్రతి రైతుకి సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. ఎవరైనా రెండో విడత సబ్సిడీ యంత్రాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మంచి పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టడం రైతులకు ఒక వరం అని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి వ్యవసాయ శాఖ ఏడిఏ నాగరాజు ఏవో ఏ.లలిత టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ఏగూరి చంద్రశేఖర్, పలువురు టిడిపి నాయకులు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలిపిన మహానేత ఎన్టీఆర్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలిపిన మహోన్నత నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు అని వింజమూరు మండల తెలుగుదేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి పేర్కొన్నారు శనివారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పతాకాన్ని ఎగురవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆవిర్భావ దినోత్సవ కేకలు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు తీసుకెళ్లిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకి దక్కుతుందన్నారు ఆయన బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేయాలని అటువంటి లక్ష్యంతో తెలుగు ప్రజల ఆశయానికి అనుగుణంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లో పార్టీని అధికారంలోకి తెచ్చిన ఎన్టీఆర్ దే అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం జనతా వస్త్రాలు చౌక ధరల దుకాణంలో వస్తు పంపిణీ మండలిక వ్యవస్థ తదితర సంస్కరణలను తీసుకొని వచ్చి ప్రజలకు ప్రభుత్వ పాలనను అందుబాటులో తెచ్చిన ఘనత ఆయనకే ఉందన్నారు అలాగే తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని కార్యకర్తలందరూ సైనికుల్లాగా పని చేసేవారున్నారు. ఎన్టీఆర్ అనంతరం ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీని అద్వితీయంగా ముందుకు తీసుకు వెళ్తూ ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుస్తూ బడుగు బలహీనవర్గాల సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావిస్తూ పాలను సాగిస్తున్నారన్నారు. అదేవిధంగా ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కాకర్ల నిరంతర శ్రమ చేస్తున్నారని తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. చల్లా వెంకటేశ్వర్లు, చల్లా శ్రీనివాసులు, కోడూరు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, గూడా నర్సారెడ్డి, ఎమ్మెస్ నాయుడు, గురజాల వాసునాయుడు, గువ్వలకృష్ణారెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, చాలా మహేంద్ర , ప్రసాదు, తిరుపతి ఆచారి, భాష్యం ఎరుకల నాయుడు, లేట్ జయన్న రామ్మోహన్, మాల్యాద్రి, కంచర్ల శ్రీనివాసులు, పెంచల్ రెడ్డి, రమణయ్య ఖాజావలి రత్నం ఇతర కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వార్షిక ప్రణాళికపై సమీక్ష

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :**

స్థానిక స్త్రీశక్తి భవనంలో శనివారం మండ లంలోని పొదుపు సభ్యులకు వార్షిక రుణం ప్రణాళికపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం ఖాజారంతుల్లా మాట్లాడుతూ.. ప్రతి పొదుపు సభ్యులకు ఆయా ప్రాంతంలోనే జియో ఫినిషింగ్ ద్వారా ఫేస్ రికగ్నైజేషన్ గుర్తిస్తూ అవినీతి, అక్రమాలకు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కుటుంబ ఆదాయ రుణ వివరాలను వార్షిక క్రెడిట్ ప్లాన్ అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీసీ లు శ్రీనివాసులు, అనిల్, రత్నకుమారి, అకౌంటెంట్ విజయమ్మ తదిత రులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** టీడీపీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త సైనికునిల్లా పని చేయాలని సోమశిల సీనియర్ నాయకులు ఉప్పల విజయ్ కుమార్ అన్నారు. అనంతసాగర మండలంలో పలుచోట్ల శనివారం 43వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు ఘనంగా నివాళులర్పించారు. పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు, అభిమానులు సమిష్టిగా కృషి చేయాలని నాయకులు కోరారు. ఇదిలా ఉంటే సోమశిలలో రెండు వర్గాలు ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడంపై సర్వత్రా చర్చ సాగింది. స్థానిక టీడీపీ నాయకులలో గత కొంతకాలంగా వ్యక్తిగత విభేదాలు రగులుకుంటున్నాయన్న ఆరోపణలున్నాయి. అయితే పార్టీ ఆవిర్భావ వేడుకను ఇరువర్గాలు పోటా పోటీగా నిర్వహించడం పట్ల ఆరోపణలకు బలం చేకూరినట్లు అయింది.

## మహిళలకు చీరల పంపిణీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని శకునాలపల్లి గ్రామంలో మహిళలకు శనివారం జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టే వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు కల్లూరి సురేంద్రరెడ్డిలు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. పార్టీలో మహిళలకు ఎనలేని గౌరవం ఉందని, అందులో భాగంగానే వీర మహిళా విభాగం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవనకల్యాణ్ స్ఫూర్తిగా తీసుకుని నియోకవర్గంలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అల్లూరి రవీంద్ర, పెట్లు కిరణ్ కుమార్, సరితా, కారంపూడి కేశవులు, వెంకటర మణయ్య, చింతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉగాది సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ



**దుత్తలూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండలం బైరవరం, బ్రహ్మేశ్వరం గ్రామంలో నూతన తెలుగు సంవత్సరం ఉగాది పురస్కరించుకొని ఉదయగిరి నియోజకవర్గం పీఓసి కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు దుంపలగడ్డ రవికుమార్ అధ్యక్షతన మహిళలను గౌరవిస్తూ ఉగాది కానుకగా చీరలు అందించారు. జనసేనపార్టీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త కొట్టే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా జనసేన పార్టీ పనిచేస్తుందని, మహిళలు అంటే అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అమితమైన గౌరవమని, జనసేన పార్టీలో వీర మహిళా విభాగం ఏర్పాటు చేసి వారిని గౌరవిస్తున్నారని, జనసేన పార్టీ వందశాతం స్ట్రాక్ రెట్‌తో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించిన మహిళలను గౌరవిస్తూ ఉగాది కానుకగా చీరలు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం పీఓసి కొట్టే వెంకటేశ్వర్లు, దుత్తలూరు మండల జనసేన పార్టీ మండల ఇన్చార్జ్ దుంపలగడ్డ రవికుమార్, ఉపాధ్యక్షుడు కోనేట్ లిఖిత్, పవన్, బట్ట మాలాద్రి, బట్ట మహేష్, అందే మధుబాబు, హరిబాబు పాల్గొన్నారు.



# తెలుగు ఖ్యాతి తెలుగుదేశం పార్టీ

- ఘనంగా 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- బడుగు బలహీన వర్గాల పెన్నిధి ఎన్టీఆర్
- ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రంలో సుపరిపాలన

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలవారిని నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కుతుందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, తాళ్లపాక రమేష్‌రెడ్డి, తాళ్లపాక అనురాధ, భూలక్ష్మి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ముందుగా కార్యాలయంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా.. ఇంత బలంగా పార్టీ నిలబడిందంటే అందుకు కార్యకర్తలు, నాయకులు, సమర్థవంతమైన నాయకత్వమే కారణమన్నారు. టీడీపీ ఆవిర్భవించకముందుకు పేదలను ఓట్లు వేసేవారిగానే చూసేవారని, కానీ అన్న ఎన్టీఆర్ వచ్చిన తర్వాత పేదలే నాయకులుగా ఎదిగారన్నారు. ఆయన ఆశయ సాధనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు లోకేష్ గారు కృషి చేస్తున్నారని చెప్పారు. మానవత్వం ఉన్న పార్టీ, కార్యకర్తలకు అండగా నిలిచి, వారికి అక్కున చేర్చుకునే పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీనే అని ప్రస్తావించారు. ఇటీవల ప్రత్యేక గ్రీన్ ఛానల్ ద్వారా గుండెను ఒకచోటి నుంచి మరోచోటికి తరలించి వ్యక్తి ప్రాణాలు కాపాడిన వ్యక్తి నారా లోకేష్ అని అన్నారు. నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకుంటూ ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.

# ఉగాది, రంజాన్ పండుగల ఏర్పాట్ల పై ఎమ్మెల్యే సమీక్ష

- మసీదులు, ఆలయాల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టండి
- ఎటువంటి అసౌకర్యం కలగకుండా నీటి వసతి కల్పించండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో వుంచుకొని దేవాలయాలు, మసీదుల వద్ద తాగునీటి సరఫరా పారిశుధ్య ఏర్పాట్లు చేపట్టాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్‌లోని ఆమె నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇందుకూరుపేట, కోవూరు, బుచ్చి, విడవలూరు, కొడవలూరు మండలాల తహసీల్దారులు, ఎంపిడిఓలు, గ్రామీణ నీటి సరఫరా అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. హిందూ ముస్లిం ప్రార్థనా మందిరాల వద్ద సామూహిక ప్రార్థనలలో పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎటువంటి అసౌకర్యం రాకుండా చూడాలని కోరారు. ప్రార్థనా మందిరాల వద్ద ఆకతాయిలపై ఓ కన్నేసి ఉంచాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి నియోజకవర్గ ప్రజలకు ముందస్తు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం పట్టణ కమీషనర్ డి.బాలకృష్ణ, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, చెంచు కిషోర్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# ఉచిత మెహందీ ఈవెంట్‌కు హాజరైన ఎమ్మెల్సీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 42వ డివిజన్ ఖుద్దూస్ నగర్‌లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వైసిపి నాయకులు యస్దాని ఫ్రెండ్స్ సర్కిల్ ఏర్పాటుచేసిన ఉచిత మెహందీ ఈవెంట్ కార్యక్రమానికి శనివారం వైసిపి మైనార్టీ నాయకులతో కలిసి నెల్లూరు వైఎస్ఆర్‌పి సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా మెహందీ ఈవెంట్ ను పరిశీలించి అందుకు సంబందించిన విషయాలను అక్కడవారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ.. రంజాన్ మాసం సందర్భంగా ప్రతి ముస్లిం సోదర, సోదరీమణులు సమాజం బాగుండాలి అందులో మనముండాలి అన్న బావనతో ఉపవాస దీక్షలు చేపడుతుండడం అభినందనీయమని తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా నెల్లూరు నగర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక కార్యక్రమాలు నిర్వహించి ముస్లిం సోదర సోదరీమణులకు తోడ్పాటుగా నిలుస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఈరోజు 42 డివిజన్‌లో మహిళలకు ఉచిత మెహందీ ఈవెంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మహిళలు మెహందీకి ఎంతో ప్రాధాన్యత ఇస్తారని వారికి అందుబాటులో ఇలాంటి ఈ కార్యక్రమాన్ని యస్దాని ఫ్రెండ్స్ సర్కిల్ ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌పి మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, వైఎస్ఆర్‌పి మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సిద్దిక్, కార్పొరేటర్లు కరీముల్లా, ఊటుకూరు నాగార్జున, నీలి రాఘవరావు, మైనార్టీ నాయకులు మున్వర్, అబ్దుల్ మస్తాన్, అలీమ్, జహీద్, బాబా భాయ్, రమీజా, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని మత్స్యకార గ్రామాలైన రామచంద్రపురం రామతీర్థం గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల వాసు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత నేత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవం కోసం నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత దక్కించుకున్నారని గుర్తు చేశారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**రామతీర్థంలో.. :** మండలంలోని తీర ప్రాంతమైన రామతీర్థం లో ప్రధాన కోడలు వద్ద టిడిపి జెండాను ఆవిష్కరించి కేకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

**వనంతోపులో :** రామతీర్థం పంచాయతీ పరిధిలోని పాతూరు వనం తోపులో టిడిపి జెండాను ఎగరవేసి కేకులు కట్ చేసి స్థానికులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణయ్య, రాగాల జనార్దన్, రాగల చరణ్, నాటూరు మల్లికార్జున, తమ్మి వెంకటరామయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'శక్తి' యాప్ ఆవశ్యకతపై అవగాహన

- ప్రతి మహిళ ఫోన్లో శక్తి యాప్ ఉండాలి
- స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాసులు రెడ్డి



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** ప్రతి మహిళ, విద్యార్థినుల ఫోన్లలో శక్తి యాప్ ఉండాలని జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐ బి.శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీ ఘట్టమనేని శ్రీనివాస రావు సూచనల మేరకు నెల్లూరు రూరల్ మండలం ధనలక్ష్మీపురం లోని బొల్లినేని నర్సింగ్ ఇన్స్టిట్యూషన్స్ నందు 400మంది నర్సింగ్ విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మహిళల రక్షణ కవచం శక్తి యాప్ అని, ప్రతి ఒక్క మహిళ, గృహిణులు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలన్నారు. మొబైల్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధానం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని నర్సింగ్ ఇన్స్టిట్యూషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రసాద్ రెడ్డి శక్తి టీమ్ ఏఎస్ఐ సుబ్బరాజు హెచ్‌సి శామ్యూల్ పోలీస్ కానిస్టేబుల్స్ వై శ్రీనివాసులు, రంగయ్య, మహిళ పిసి సుప్రియ సిబ్బంది, మహిళ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ వీవర్స్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోనం బ్రహ్మయ్య



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైయస్సార్సీపి వీవర్స్ విభాగం జనరల్ సెక్రటరీగా సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండల పరిషత్ అధ్యక్షుడుగా పొదలకూరు గ్రామ సర్పంచిగా మరెన్నో బాధ్యతలు నిర్వహించి, మాజీ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డికి ముఖ్య అనుచరులుగా కొనసాగుతున్న కోనం బ్రహ్మయ్యని ఎంపిక చేయడం శుభ పరిణామం. వీరి ఆధ్వర్యంలో చేనేతలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం మార్గం వైపు దూసుకెళ్లే విధంగా తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని ఆశిస్తున్నామన్నారు.

## హౌసింగ్ అవినీతిపై ఇక ప్రత్యక్ష పోరాటమే..



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జిల్లాలో హౌసింగ్ అధికారుల తీరు వలన బిజెపి హౌసింగ్ కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి అప్పుల ఊబిలో కూరుకు పోయారు. తాను కష్టపడి సంపాదించింది అధికారులు తనచేతికి అందకుండా వేధించారు. ఆప్షన్ శ్రీ కింద లబ్ధిదారుల ఖాతాలో జమైన డబ్బులు అధికారులువసూలు చేసి కాంట్రాక్టర్లకు 9-8-2023 అందించమని ప్రిన్సిపల్ సెక్రెటరీ అజయ్ జైన్ ఆదేశాలు ఇచ్చారు. నెల్లూరు సిటీలో మాత్రం ఆదేశాలను హౌసింగ్ అధికారులు గౌరవించలేదు. లబ్ధిదారుల వద్ద సుబ్బారెడ్డి కాంట్రాక్టర్కు కోటి 70లక్షలు పెండింగ్లోనే ఉండిపోయాయి. అవి వసులయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. బీజేపీ కాంట్రాక్టర్ నిర్మించిన 150 గృహాలను అప్పటి హౌసింగ్ డిఈ పనిచేయని కాంట్రాక్టర్ లకు ట్యాగ్ చేసి ఆ నిధులు స్వాహా చేసి పంచుకున్నారు. ఈ అవినీతిపై విజిలెన్స్ డిఈ చంద్రశేఖర్ రాజు విచారణ జరిపి నివేదికను ప్రూవ్ చేశారు. ఆ అవినీతిపై చర్యలు తీసుకోకుండా వైసీపీ సర్కార్ అడ్డుకుంది. ప్రస్తుత పాలకులు ఈ అవినీతికి మద్దతిస్తున్నారు. హౌసింగ్ అధికారులు నిర్లక్ష్యం అవినీతి వలన సుబ్బారెడ్డి కాంట్రాక్టర్ అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నాడు. ఈ పాలకుల అధికారుల వైఖరి మూలంగా పెండింగ్ బకాయిల వలన బిజెపి కాంట్రాక్టర్ జీవితం బలికాకుండా ఉండేందుకు ప్రత్యక్ష ఆందోళన చేపడతాం. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకోవాలని విజ్ఞప్తి.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వార్షికోత్సవం, వేడుకలు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండల పరిధిలోని రుద్రకోట వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఉద్యోగ సాధకుల దినోత్సవం, వార్షికోత్సవం, పూర్వ విద్యార్థుల దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సుశీల్ కుమార్ ప్రియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డా. బాలకృష్ణన్ (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్), రాజశేఖర్ (జనరల్ మేనేజర్ – హెచ్‌ఆర్), ఫైజుల్లాహ్ (అసిస్టెంట్ మేనేజర్ – ఇండో సోల్) ఎ.రామమోహన రావు (ప్రొప్రైటర్, శ్రీనివాస్ స్పన్ పైప్ ప్రైవేట్ లిమిటెడ్) హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. బాలకృష్ణన్ మాట్లాడుతూ.. తయారీ రంగం ప్రాముఖ్యత, సెమీ కండక్టర్ పరిజ్ఞానంపై విలువైన సమాచారాన్ని అందించారు. రాజశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు తమ సమీపంలో అనేక కంపెనీలు అభివృద్ధి చెందుతున్నాయని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎ.రామమోహన రావు మాట్లాడుతూ.. ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థిగా, విద్యార్థులు కష్టపడి చదివి స్వంత పరిశ్రమలను స్థాపించేందుకు ప్రోత్సహించారు. అనంతరం, వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో నియామక పత్రాలను పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా




వి.విజయన్ (సూపరింటెండింగ్ ఇంజనీర్, ఏపీఎస్పీడీసీఎల్, నెల్లూరు) హాజరయ్యారు. విద్యుత్ శాఖలో డిప్లొమా ఇంజనీర్ల ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా శ్రీనివాసుల రెడ్డి (అసిస్టెంట్ ఇంజనీర్, ఏపీఎస్పీడీసీఎల్) డిప్లొమా విద్యార్థులకు రాబోయే ఉద్యోగ అవకాశాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేసారు.

# ఎమ్మెల్యే సోమిరెడ్డి నాయకత్వంలో సుపరిపాలన

## సర్వేపల్లి నియోజకవర్గ తెలుగు యువత కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి దండు శ్రీనివాసులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సహకారంతో గ్రామస్తులకు తెలుగుదేశం ప్రభుత్వం సుపరి పాలన అందిస్తుందని సర్వేపల్లి నియోజకవర్గం తెలుగు యువత కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శి దండు శ్రీనివాసులు అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పిడతా పోలూరు గ్రామ సెంటర్ వద్ద ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సం కార్యక్రమాన్ని నిర్వహించి పార్టీ జెండాను నాయకులు ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు మురళి, పెంచలయ్య, కరిముల్లా, కొండారెడ్డి, రామ సుబ్బారెడ్డి, బాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగు యువత కమిటీ నాయకులు దండు మాట్లా డారు. ఐదేళ్ల వైసిపి పరిపాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వంలో సుఖంగా జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ పరిపాలన చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు తీసుకొస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బుచ్చిరెడ్డిపాలెం వాసి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలై మృత్యువుతో పోరాడుతున్న యువకుడికి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పద్మశాలి కుటుంబాలు అండగా నిలిచాయి, నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన అండగుండ హరీష్ ఇటీవల బైక్ యాక్సిడెంట్‌కు గుర య్యాడు. తీవ్రగాయాలతో నెల్లూరు అపోలో ఆస్పత్రిలో చేరగా.. బ్రెయిన్‌కు సర్జరీ చేయాలని డాక్టర్లు చెప్పారు. ఏసీ మెకానిక్‌గా ఉన్న హరీష్ కుటుంబా నికి రూ.15లక్షలు ఖర్చు పెట్టే స్థోమత లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేనను సంప్రదించారు. వెంటనే స్పందించిన రమేష్.. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలీ కుటుంబాలకు ఈ విషయాన్ని తెలి యజేసి.. విరాళ సేకరణ మొదలుపెట్టారు. కేవలం 4 రోజుల్లోనే స్పందిం చిన పద్మశాలీ కుటుంబ సభ్యులు, యువకులు రూ.51వేలు పోగు చేశారు. ఈ రోజు అనగా 29-03-2025 శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన, నెల్లూరు జిల్లా పద్మశాలి సంఘ ప్రతినిధులు, అపోలో ఆస్పత్రికి వెళ్లి బాధితుడ్ని పరామర్శించారు. సేకరించిన విరాళం మొత్తం రూ.51వేలు వారికి అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేనకు, నెల్లూరు జిల్లా పద్మశాలి కుల బాంధవులకు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పద్మశాలి సంఘ ప్రతినిధులు బుధవారపు బాలాజీ, సోమా గోపాల్, గుత్తికొండ శ్రీనివాసరావు, చింతలపూడి పెంచల య్య, గుత్తికొండ వెంకయ్య, కాసా శ్రీనివాసులు, మార్కాపురం లక్ష్మీనారా యణ, దోనేపూడి కోటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన జిల్లా ప్రతినిధులు మాగం వెంకటేశ్వర్లు, గండికోట వంశీ, కారంపూడి దయాకర్, పోలని పురంధర్, తుమ్మలచర్ల వాసు తదితరులు పాల్గొన్నారు.



# పిచ్చమ్మ ఉత్తర క్రియల్లో మాజీ ఎమ్మెల్యే

**కావలి, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ నాయకులు వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవల మరణించారు. ఒంగోలులోని వైవి సుబ్బారెడ్డి వారి నివాసంలో శనివారం కావలి మాజీ ఎమ్మెల్యే రామ్‌రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారితోపాటు కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో ప్రశ్నించే తత్వం..

## ప్రాథమిక స్థాయినుండే అలవాటుగా మారాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం ప్రాథమిక స్థాయి నుంచే అలవాటు చేయాలనిఉదయగిరి మండల విద్యాశాఖ



అధికారి షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎన్.బి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు బోధించిన ప్రతి పాఠ్యాంశంలోనూ అవగాహన ఉంటూ ప్రశ్నించే తత్వంను విద్యార్థులలో ప్రోత్సహించాలని తెలియజేశారు. ప్రశ్నించే తత్వం విద్యార్థులలో ప్రోత్సహించడం వలన విద్యార్థులు పాఠ్యాంశాల పట్ల పూర్తి అవగాహన చేసుకుంటారని, ఉపాధ్యాయులు 2025-26 విద్యా సంవత్సరం నాకు సంబంధించి విద్యార్థుల నమోదు ప్రక్రియ ఏప్రిల్ మాసంలోనే ప్రారంభించాలని ఐదవ తరగతి పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేరే విధంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, విద్యార్థులకు ఇచ్చిన నిఘంటువులను ప్రతిరోజు ఉపయోగించే విధంగా ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలని, ఎస్ఏ2 పరీక్షలకు సంసిద్ధం చేయాలని మరియు రాగి జావాలో యాలకులు వేస్తూ నాణ్యత పాటించాలని,మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించే విధంగా విద్యార్థుల సంఖ్యను బట్టి పప్పు నూనెలు, కూరగాయలు వేసే విధంగా చొరవ తీసుకోవాలని తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవి ర్భావ దినోత్సవ వేడుకలను పొదలకూరులో శనివారం ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు,



పట్టణ అధ్యక్షుడు పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన అనంతరం తెలుగు ప్రజలకు ఏకైక ఆశాదీపం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. పార్టీ ఆవిర్భావం తర్వాత 10సార్లు ఎన్నికలు జరుగగా 6సార్లు అధికారంలో.. 4 సార్లు ప్రతిపక్షంలో తెలుగుదేశం పార్టీ ఉన్నదని గుర్తు చేశారు. ఐదేళ్ల వైసిపి పాలనలో అంతా అరచకమే రాజ్యమేలిందని పేర్కొన్నారు. రాక్షస పాలన నుండి చంద్రన్న రాజ్యంలోకి అడుగు పెట్టామన్నారు. అన్నపూర్ణలాంటి ఆంధ్రప్రదేశ్ ను అదోగతిపాలు వేశారని అన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అందించాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని నందమూరి తారక రామారావు స్థాపించారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాటాలు చేస్తూ అధికారంలో ఉన్నప్పుడూ అధికార పథంలో నడిపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బక్కయ్యనాయుడు, మహిళా మండల అధ్యక్షులురాలు ఆదాల సుగుణమ్మ, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, వెంపులూరు అరుణమ్మ, ఆకులూరు విజయ్, అమర్తలూరు చెంచయ్య, పిన్నెల్లి ప్రభాకర్, ఆదాల మురళి రెడ్డి, కండే నరసయ్య,పొట్టి సుధాకర్, మీరా మధు, కొంగి మస్తానమ్మ, కొంగి వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

**మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు :** పట్టణంలోని పొట్టి శ్రీరాముల విగ్రహం వద్ద టిడిపి ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకుడు సర్వేపల్లి నియోజకవర్గ తెలుగు యవత కార్యదర్శి పిన్నెల ప్రభాకర్ సొంత నిధులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా టిడిపి మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు పాల్గొని ప్రారంభించారు. అనంతరం అందరికి మజ్జిగను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్యసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుడితిపాలెంలో టీడీపీ ఆవిర్భావదినోత్సవం

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గం తెలుగు దేశంపార్టీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలు మేరకు, ఇందుకూరు పేట మండలం కుడితిపాలెం గ్రామం



లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అప్పని శ్రీనివాసులు, యూత్ లీడర్ దొడ్ల మల్లికార్జున్, మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె.ఇస్మాయిల్ ఆధ్వర్యంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్యకర్తలు నడుమ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివకోటరెడ్డి, కోదండయ్య, చెన్నయ్య, రఫీ, మురళి, ప్రవీణ్ రామ్మోహన్ సుధీర్, సుకుమార్, అల్లాబక్షు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండల టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మావిళ్ళపల్లి శ్రీనివాసులు నాయుడు, మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో వేడుకలను జరుపుకుంటోందని తెలిపారు. నందమూరి తారక రామారావు గారు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం 1982లో టీడీపీని స్థాపించారని, కేవలం కొద్ది కాలంలోనే అపూర్వమైన ప్రజాదరణ పొంది ముఖ్యమంత్రి అయ్యారని గుర్తుచేశారు. రైతు, కార్మికుల అభివృద్ధే లక్ష్యంగా కూడు, గూడు, గుడ్డ నినాదంతో పార్టీ ముందుకు సాగిందని పేర్కొన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ బాటలోనే ప్రజా సంక్షేమాన్ని ప్రతిపాదిస్తూ, మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్నారని నేతలు వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందుతోందని, వచ్చే రోజుల్లో టీడీపీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



ఈ వేడుకల్లో సండే రమేష్, ఓలిపి మునిస్వామి, మాజీ ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసి చక్రధర్, దొడ్ల అశోక్ యాదవ్, మధురెడ్డి, వేణు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నేతలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ పునర్వ్యవస్థీకరణ దిశగా పటిష్టంగా ముందుకు సాగుతుందని ఈ కార్యక్రమంలో నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# బూత్ బంగ్లాను తలపిస్తున్న అంగన్వాడి కేంద్రం



- చిన్నారులకు ఏదైనాజరిగితే ఎవరు బాధ్యులు
- కేశవరం సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** కేశవరం పంచాయతీ పరిధిలోని తిమ్మసముద్రం గ్రామ అంగన్వాడి కేంద్రం బూత్ బంగ్లాలో నిర్వహిస్తున్నారని, శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడుతూ రేపో, మాపో నేలమట్టం అయ్యేలా ఉన్న భవనంలో అంగనవాడి కేంద్రం నిర్వహించడం ఎంతవరకు సమంజసమని కేశవరం సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగి ముక్కుపచ్చలారని చిన్నారులపై స్లాబ్ పెచ్చులు పడి ఏదైనా సంఘటన చోటు చేసుకుంటే ఎవరు బాధ్యులని అంగనవాడి అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. పాత సచివాలయంలో అంగన్వాడి కేంద్రం నిర్వహించేందుకు పంచాయతీ సమావేశంలో తీర్మానం చేశామని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా, అంగనవాడి కేంద్రం అద్దె భవనంలో నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ఐసిడిఎస్ అధికారుల తీరుపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జలదంకి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కేశవరం పంచాయతీలో జరుగుతున్న పరిణామాలపై వాడి వేడిగా సర్పంచ్ మాట్లాడారు. పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. లైట్లు వేయడానికి మంచినీళ్లు ఇవ్వటానికే సర్పంచ్ అనేలా అధికారుల తీరు ఉందన్నారు. పంచాయతీ తీర్మానానికి విలువ లేకుండా చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని అంటూ పలువురు అధికారుల తీరును ఎండగట్టారు. గడచిన ఐదారు సంవత్సరాలుగా పంచాయతీలో ఏ సమస్య వచ్చినా సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చేవారని, ఆ సమస్యల పరిష్కారంలో సర్పంచ్ చర్యలు తీసుకునేవారు అన్నారు. ప్రస్తుతం అందుకు భిన్నంగా పంచాయతీ ఆమోదించిన అభివృద్ధి పనులను నిర్వహించకుండా, తీర్మానం లేని పనులను నిర్వహిస్తున్నారు అంటూ అధికారులపై ధ్వజమెత్తారు. చెరువుకు సంబంధించి చిల్లకంప వేలంపాట పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లకు తెలియకుండానే ఇరిగేషన్ అధికారులు ఎలా నిర్వహిస్తారు అంటూ ప్రశ్నించారు. ఒక దశలో ఎంపీపీ గోచి పాతల వెంకటరమణయ్య కలుగజేసుకొని అంగన్వాడి కేంద్రాన్ని ప్రభుత్వ భవనంలో ఎందుకు నిర్వహించలేక పోతున్నారంటూ ఐసిడిఎస్ అధికారిని ప్రశ్నించగా ఆమె గ్రామంలో సమస్యల వలనే ప్రైవేట్ భవనంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మయ్య, డిప్యూటీ తహసిల్దార్, వైస్ ఎంపీపీలు పొలవల్లి మాలకొండారెడ్డి, మేకల ధనమ్మ, ప్రజా ప్రతినిధులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా 43వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్పేట మండలంలో 43వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏఎస్పేట మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలనుమండల కేంద్రమైన ఏఎస్ పేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అలాగే కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు మండల టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల వారిని నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి దక్కుతుందని పేర్కొన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న పార్టీ బలంగా నిలబడింది అంటే అందుకు కార్యకర్తలు నాయకులు సమర్థవంతమైన నాయకత్వమే కారణమన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదంతో పురుడు పోసుకుని ఆరు నెలల్లోనే అధికారం చేపట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని



పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువ నాయకులు నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఏలూరి మాల్యాద్రి నాయుడు మండల సీనియర్ నాయకులు నంది వివేకానంద రెడ్డి, దేవరాల హజరతయ్య, కంచర్ల శ్రీహరి నాయుడు, షేక్ జిలాని బాషా, డాక్టర్ షేక్ ఖాజా మియా నరసయ్య, పైడి శ్రీనివాసులు, జనార్దన్ రెడ్డి, డి.వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసయ్య, అల్లంపాటి సుబ్బారెడ్డి, పద్మయ్య వెంకటేశ్వర్లు నాయుడు, మాబులు ఖాదర్ బాషా, ఎస్.దాని అఫ్జల్ వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు టెక్నాలజీతోపాటు

## సంస్కృతి సంప్రదాయాలు నేర్పాలి

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణతో కూడిన సర్వస్వతి శిశు మందిర్ విద్యా విధానం పాఠశాల వ్యవస్థకు స్ఫూర్తిదాయకంఅని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తనయులు డాక్టర్ అర్జున్ రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డి పాళెంలోని సర్వస్వతి శిశు మందిర్ వార్షికోత్సవకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్ రెడ్డి మాట్లాడుతూ.. అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యనందిస్తున్న సర్వస్వతి శిశు మందిర్ నిర్వాహకులను అభినందించారు. టెక్నాలజీతో పాటు విద్యార్థులకు సాంప్రదాయ విలువలు అవసరమన్నారు. ప్రధానాచార్య చిట్టకూరు రామకృష్ణ, కేతిరాజు సుబ్బారావు బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు, టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం టీడీపీతోనే పుట్టింది

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీతోనే సంక్షేమం పుట్టిందని బ్రహ్మదేవి అధికార పార్టీ నాయకులు అన్నారు. శనివారం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నాయకత్వంలో అందరం కలిసి పనిచేస్తామని బ్రహ్మదేవి అధికార పార్టీ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రదేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో మర్రిపాడు మండల టీడీపీ అధ్యక్షులు అరికట్ల జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ 43వ ఆవిర్భావ వేడుకలు మర్రిపాడు మండల కేంద్రం అయిన మర్రిపాడు సెంటర్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడికట్ల జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రాష్ట్ర ప్రజలకు ఎంతగానో సేవ చేసిందన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ అప్పటినుంచి నేటి వరకు అంచలంచలుగా ప్రజల ఆశీర్వాదాలతో ఎదుగుతూ వస్తోందని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల బాగోగులు కొరకు అనేక సంక్షేమ పథకాలు పెట్టి ముందుకు వెళుతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు గాలిబోయిన లక్ష్మీ నరసయ్య యాదవ్, యలగాల వెంకటేశ్వర్లు, కృష్ణపాటి మధుసూదన్ రెడ్డి, పాలెం పోలయ్య, మల్లు స్వాతి, మల్లు వేంకటేశ్వర రెడ్డి, మాడుపూరు చంద్రబాబు, అరికట్ల పుల్లయ్య, గంగినేని శ్రీనివాసులు, శాఖాపురం సురేష్, కన్నెమరకల చిన్నవెంకటేష్ కోడూరు బ్రహ్మయ్య, ఇమామ్ ఖాసిం, తమటం ఈశ్వర్ రెడ్డి, యల్లంరాజు కొండయ్య, కోట విజయ భాస్కర్ రెడ్డి, గుమ్మ రవీంద్ర రెడ్డి, ఎస్.డీ గౌస్‌బాషా, గూడల శ్రీను, మస్తాన్, దబ్బుగొట్టు తిరుపతి, ఇస్మాయిల్, హర్ష, సతీష్, హజరత్, హజరత్, శ్రీకాంత్, బ్రహ్మయ్య, ఎంపులూరి రమేష్, నిరంజన్, తెలుగుదేశం కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఔన్నత్యాన్ని ఢిల్లీలో చాటిచెప్పిన ఎన్టీఆర్

### టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో సింగమనేని

**జలదంకి, మేజర్‌న్యూస్ :** తెలుగువారి ఔన్నత్యాన్ని ఢిల్లీ వీధులలో చాటి చెప్పిన ఘనత తెలుగుదేశం పార్టీ నిర్మాణ కర్త స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుదే అని జమ్మలపాలెం గ్రామ టిడిపి నాయకులు సింగమనేని మనోజ్ స్పష్టం చేశారు. 1982వ సంవత్సరంలో పార్టీ స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 32 మంది ఎంపీలను గెలిపించి, తెలుగువారి ఖ్యాతిని దశదిశలా వ్యాపింప చేసిన ఘనత ఎన్టీఆర్‌కి దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం జమ్మలపాలెంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో పేదల పార్టీగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 43 వసంతాలకు చేరుకోవడం సంతోష దాయకమని అన్నారు. తెలుగుదేశం జెండాను ఆవిష్కరించి కేకు కటింగ్ చేసి స్వీట్లు అందరికీ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.